వర్షాలకు పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు



ఎన్టీఆర్‌నగర్‌లో పొంగిపొర్లుతున్న మురుగు

- బురదతో కంపుకొడుతున్న రోడ్లు
- సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టని అధికారులు

దిల్‌సుఖ్‌నగర్: జోరుగా కురుస్తున్న వర్షాలకు మలక్‌పేట్ జోన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లోని డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై పారుతున్న మురుగు నీటితో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్‌కేపురం, సరూర్‌నగర్ , ఓల్డ్‌మలక్‌పేట్, అక్బర్‌బాగ్, సలీంనగర్, తీగలగూడ, సింగరేణీ కాలనీ, అంబేడ్కర్‌నగర్, ఎన్టీఆర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని కాలనీలు, బస్తీలలో డ్రైనేజీ పైపులు లీకై మురుగునీరు పొంగిపొర్లుతోంది. డ్రైనేజీ నీరుతో రోడ్లన్నీ బురదమయంగా మారి కంపుకొడుతున్నాయి. ఈ విషయంపై స్థానిక జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. సంబంధింత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ పైపులైన్లకు మరమ్మతు చేయాలని, అదే విధంగా వర్షం వల్ల పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

అధికారుల పర్యటనలే తప్ప ఫలితాలేవి...

కాలనీలలో ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి బాధితులను ఆదుకుంటామని, భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని హామీ ఇచ్చినా పనులు మాత్రం జరగటం లేదు. నాలాల సామర్థ్యాన్ని పెంచకపోవడం, పూడికతీత పనులు చేపట్టకపోవడంతో సమస్య అలాగే మిగిలిపోతోంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వరదల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు విఫలమవుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా ఇళ్లల్లోకి నీరు వస్తోందని. ఇళ్లల్లో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ముంపు బాధితులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అక్షయ పాత్ర 59

కాసులు కురిపిస్తున్న భూముల క్రమబద్ధీకరణ జీఓ

- ప్రభుత్వ స్థలాల్లో వాలిన పె'గ'ద్దలు
- రెగ్యులరైజేషన్ పేరుతో అన్యాక్రాంతం
- నేతలు, వారి బంధువుల పేరున 59 జీఓ కింద దరఖాస్తులు
- పొజిషన్‌లో లేకపోయినా ఉన్నట్లు ధ్రువీకరణ
- 'మామూలు'గా సాగుతున్న రెవెన్యూ తనిఖీలు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: పేదలు నివసించే ఇళ్లు, స్థలాల రెగ్యులరైజేషన్ కోసం సర్కారు తీసుకువచ్చిన జీఓ 59.. పలువురు నేతలు, అధికారులకు అక్షయ పాత్రగా మారింది. ఇదే అదనుగా భావించిన వీరు ప్రభుత్వ ఖాళీ స్థలాలపై కన్నేశారు. నిర్మాణాలు లేని చోట ఇళ్లు ఉన్నట్లు.. కరెంటు లేని చోట మీటర్లు జారీ చేసినట్లు.. పంచాయతీకి ఇంటి పన్నులు సైతం చెల్లించినట్లు తప్పుడు రసీదులు సృష్టించారు. వీటి ఆధారంగా.. కొంతమంది నాయకులు తమతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరుల పేరున భూముల క్రమబద్ధీకరణకు దర ఖాస్తు చేసుకున్నారు. తనిఖీలకు వచ్చిన రెవెన్యూ అధికారులకు అడిగినంత ముట్టజెప్పి.. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతానికి పాల్పడుతున్నారు.

పసుమాముల కేంద్రంగా..

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 102, 106, 137, 267, 386/4 నుంచి 386/12, 413, 444లలో ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో రెవెన్యూ అధికారులు నోటీసు బోర్డులు కూడా పెట్టారు. ఈ స్థలానికి బహిరంగ మార్కెట్లో గజానికి రూ.25 వేలకుపైగా ధర పలుకుతోంది. అధికార పార్టీ ప్రజాప్రతినిధికి ప్రధాన అనుచరుడిగా చెప్పుకొంటున్న ఓ స్థానిక నేత కన్ను వీటిపై పడింది. ఖాళీగా ఉన్న ఈ భూములను ఎలాగైనా చేజిక్కించుకోవాలని భావించాడు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 59ను అనుకూలంగా మలుచుకునే కుట్రకు తెరతీశాడు. ఆయా భూముల్లో ఏళ్ల తరబడి తామే పొజిషన్‌లో ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించారు. తన పేరుతో పాటు భార్య, కొడుకు, తల్లి, తండ్రి, తోడల్లుడు, మరదలు, డ్రైవరు ఇలా సపరివారం, బంధువుల పేరున ఎకరాల్లో ఉన్న భూమిని గుంటలు, గజాల్లోకి మార్చారు. ఒక్కో వ్యక్తి పేరున ఒక్కో సర్వే నంబరులో రెండు, మూడు ప్లాట్లు ఉన్నట్లు రికార్డులు సృష్టించారు. ఒక్కో వ్యక్తి పేరున 1,500 నుంచి 2,500 గజాల వరకు ఉన్నట్లు నోటరీ డాక్యుమెంట్లు రూపొందించారు. ఈ మేరకు ఆయా వ్యక్తుల పేరున జీఓ నంబర్ 59 కింద దరఖాస్తు చేసుకున్నారు. ఇలా ఆయన ఒక్కరే పది వేల



గజాలకుపైగా కొల్లగొట్టేందుకు యత్నిస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఫ్యామిలీ ప్యాక్‌గా రెగ్యులరైజేషన్

జీఓ నంబర్ 59 కింద ఒక్క పసుమాముల రెవెన్యూ పరిధిలో ప్రభుత్వానికి 218 దరఖాస్తులు రాగా 186 అప్లికేషన్లు ఖాళీ స్థలాలకు సంబంధించినవే కావడం విశేషం. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చిన అధికారుల చేతులు తడిపి, జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి క్రమబద్ధీకరణ పేరుతో తక్కువ రేటుకు స్థలాలను కొల్లగొడుతున్నట్లు తెలుస్తోంది.

ఎవరి వాటా వారిదే!

తట్టి అన్నారం రెవెన్యూ సర్వే నంబర్ 106లోని ప్రభుత్వ భూమిని ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు కలిసి కొల్లగొట్టారు. స్థలాల క్రమబద్ధీకరణలో వాటాలు మాట్లాడుకుని ఈ తతంగాన్ని నడిపించారు. అమనగల్లు రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 40లోని 22 గుంటల భూమిని ప్రభుత్వం గతంలో జీహెచ్‌ఎంసీకి కేటాయించింది. స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, ఇతరులు కలిసి ఈ భూములను కొల్లగొట్టేందుకు యత్నిస్తున్నారు. సర్వే నంబరు 60లోని భూమికి పాత తేదీలతో స్టాంప్ పేపర్లు, నోటరీలు సృష్టించి రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. సర్వే నం.71లోని భూమిపై ఇప్పటికీ కోర్టులో కేసు నడుస్తోంది. ఇందులోనూ అర్జీలు పెట్టుకున్నారు. సర్వే నం. 255లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇక్కడి నిర్మాణాలకు ఆగమేఘాలపై కరెంట్ మీటర్లు జారీ అవుతున్నాయి. జీహెచ్‌ఎంసీ నుంచి ఇంటి పన్ను రసీదులు పుట్టుకొస్తున్నాయి. మునుగనూరు సర్వే నంబర్ 90లోని స్థలాల క్రమబద్ధీకరణలోనూ ఇదే తంతు సాగుతోంది.

తహసీల్దార్లకు కనక వర్షం

పేదల ఇళ్లు, స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 59 కొంత మంది తహసీల్దార్లకు కాసుల వర్షం కురుస్తోంది. పొజిషన్‌లో ఎలాంటి నిర్మాణాలు లేకపోయినా ఉన్నట్లుగా నిర్ధారించి రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.నిజానికి 2020 జూన్‌కు ముందు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిన నివాస స్థలాల ను మాత్రమే ఈ జీఓ కింద పరిగణించాలి. కానీ ఇవేవీ పట్టించుకోవడం లేదు. పసుమాముల లోని ప్రభుత్వ, లావణి పట్టా భూముల అన్యాక్రాంతంపై కలెక్టర్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

"నిబంధనలు పాటిస్తున్నాం

ప్రభుత్వ భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లు, స్థలాల క్రమబద్ధీకరణ కోసం జీఓ నంబర్ 59 తీసుకొచ్చారు. పసుమాముల రెవెన్యూ పరిధి నుంచి కూడా దరఖాస్తులు అందాయి. నిబంధనల ప్రకారం ఉన్న వాటిని మాత్రమే అప్రూవల్ చేస్తున్నాం. మిగిలినవి తిరస్కరిస్తున్నాం. ఎలాంటి నిర్మాణాలు లేకుండా ఖాళీగా ఉన్న భూములను రెగ్యులరైజ్ చేస్తున్నామనే ఆరోపణల్లో వాస్తవం లేదు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్నాం.

– కలెక్టర్ హరీష్

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

■ **Kukatpally : Near Traffic Police** Station. G+4 Building in 130 Sq/Yards. Getting Rental 1 Lakhs per month. Can use as Hospital ✆ 90528 25333 [B-1478]

TO-LET

■ **Showroom for Rent in Madhapur** Big Showroom 720 Sqft. Newly Renovated, Separate Office room with attached bathroom. @ Madhapur 100 feet Road Nr. Kakathya Kaman, for Automobile related bussiness only with graphenizer. com & Detailing Products Dealership. Rent 60K. Ph: 6305128437 [H-437]

VILLAS FOR SALE

■ **New-age design premium** villas for sale in Raviryala for just Rs. 1.80 Crores. Contact: + 91 7353585358 Sark Projects [HA-94364]

Services

■ మీ బంగారం తాకట్టులో ఉందా వడ్డీ చెల్లించ లేకపోతున్నారా తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్ : 7013501541 [H-788602]

ASTROLOGY

■ విద్య, ఇంటి, వ్యాపార, ప్రేమ వివాహం, ఆరోగ్య సమస్య ఒక్క కాల్‌తో అన్ని సమస్యలకు పరిష్కారము బాబా MS ఖాన్. Hyd. Ph: 9652149253 [H-189270]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788716]

■ మీ బంగారం మణప్పురం, ముత్తుట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 8886456484. [H-189261]

BUSINESS OFFER

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 9390 222 788 [B-1193203]

■ అర్జెంట్ మంచి రన్నింగ్‌లో ఉన్న Full ప్రాఫిట్ బిజినెస్ కొరకు ఇన్వెస్టర్ కావలెను. ఫోన్ : 7674990470 [H-189459]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషీన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710 [DA-38443]

PERSONAL CARE

CHANGE OF NAME

■ **I, Vandana Shekher W/o.** Manish Shekher R/o. Tirumalgiri, Secunderabad have Changed my name to Vandana Shekher Shukla for all purposes. [HA-03997]

■ **I, Mohammed Mahmood Miya** S/o. Mohammed Ekbal R/o. 26-76, Venkatramreddy Nagar, Quthbulla pur, Chintal T.S. have Changed my name to Mohammed Mohmood, S/o. Mohammed Iqbal. [DA-8413]

■ **I, Mohammed Khaleed** S/o. Mohammed Abdul Raheem. R/o. 8-2-293/82/L/176/A/14, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad. Passport No.K9202070. Changed my name As "MOHAMMED KHALED" [H-780850]

LOST

■ **I Kodali Ravi Kumar S/o. Kodali** Narasihma Rao Aged About 48Yrs H.No: 8-3-398 Yellareddyguda Ameerpet TS.Lost my Document By Travelling Vijayawada To Hyderabad At Tea Shop Near Royal Juice Center Saidabad Document No 8675of 1983 Syno 9,9/2and9/3 SRO Hayathnagar Related in memo Of Saroornagar Mandal & Village please if Any Found send Above Address [HA-10946]

■ **I, Giddi Edukondalu S/o. G.Ramudu,** R/o. H.No.7-46, Mamidipally(V), Balapur (M), R.R.Dist. I Lost my Original Passport No. H9475437. While Travelling from Mamidipally to RGI Airport, Shamshabad. If Found Call: 8499982022 [HA-13965]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-781644]

Wanted

■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780941]

■ చందానగర్, పంజాగుట్ట ప్రాంతాలలో House keeping మరియు Office boy కొరకు Ladies మరియు Gents కావలెను. Ph: 9390596974 [HA-13966]

■ ASO సెక్యూరిటీ గార్డ్స్, మదీనాగూడ, మియాపూర్‌లో పనిచేయుటకు కావలెను, 12గం. డ్యూటీ, వసతి కలదు. జీతం: 15–20 వేలు. ఫోన్:9618005302, 9182515062 [HA-13963]

■ హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు "సెక్యూరిటీ గార్డులు" కావలెను. రూం+భోజనం ఫ్రీ, జీతం: 12,000/–, ఫోన్ : 9100089955, 8106195640. [H-189269]

■ **Wanted Female Residential** Warden @ vanasthalipuram. Food and accommodation + Salary 15000/-. Ph: 7867869273 [HA-94353]

■ **Work from Home in Corporate** Company. Free Training and support. Any background people can work with us. M/F. Age 40yrs. & Above only. Ph: 7013794440 [HA-94252]

■ **Wanted Principals. Salary upto:** 30000/- Marketing Vice Principals, Marketing Executives, Counsellors. Qualification: Any Degree, Salary: 12000/- to 21000/-. Experienced Persons Preferrable, Age: 25 to 45. Job Location: Dilsukhnagar, Hyd. Master Minds College, Contact: 8978180857, 9100069434 [G-4490]

■ **Wanted Male Non Teaching** Staff and Marketing Vice Principal in a Reputed Educational Organisation Qualification Any Degree. Salary: 12000 to 20000/- Age: 25 to 45, Job Location: Ameerpet, Hyd. Contact: 92487 33323 [G-4495]

FACULTY TEACHERS

■ **Req. Sr. Faculties for Maths, Zoology,** Commerce, Chemistry - Inter & Chemistry-Degree Salary:Up to 5Lakhs P.A., Cont.: Sri Chandra Jr. & Degree College.Ph:9052016313, 9666156313. jobsatsrichandra@gmail.com [H-780730]

■ **Wanted Exp and Trained Teachers** to Handle Primary Maths,Hindi and Pre - Primary teachers at Kakatiya High School, Warasiguda, Sec'bad. Ph : 9246224773, 9347616102. E: ktswarasiguda@gmail.com [HA-11712]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జీస్టీపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

క్లుప్తంగా

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి



మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగులు

చాదర్‌ఘాట్: దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలు దివ్యాంగ సంఘాల నాయకులు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మలక్‌పేటలో విలేకరులతో మాట్లాడుతూ, వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గింపు, అన్ని శాఖల్లో 4 శాతం కేడర్ పెంపు, టీసీపీసీలను బలోపేతం చేయాలని మంత్రిని కోరామని తెలిపారు. కార్యక్రమంలో అడవయ్య, వెంకటేష్, వెంకట్, శ్రీనివాసులు, కిరణ్, శివ, నారా నాగేశ్వరరావు, మల్లారెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి నిధులివ్వండి

మహేశ్వరం: అభివద్ధి పనులకు నిధులుమంజూరు చేయాలని నాగుల్‌దోని తండా సర్పంచ్ రాజునాయక్ బుధవారం మంత్రి సబితారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన మీర్‌పేట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఉప సర్పంచ్ ఊర్మిల నాయక్, తండా వాసులు గోపాల్ నాయక్, తేజ నాయక్, రాందాస్ నాయక్, గోవింద్ నాయక్, రవి నాయక్, హరిసింగ్, శంకర్ నాయక్, మోహన్ నాయక్, పత్యానాయక్, హచ్చు, లక్ష్మణ్, హర్యా నాయక్, రాములు, యాదు నాయక్, దీప్లా నాయక్, బోడియా, శివ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న నాయక్



వెంకన్న నాయక్‌ను అభినందిస్తున్న సైదాబాద్ ఎస్‌హెచ్‌ఓ ఏసీపీ సుబ్బిరామిరెడ్డి

సైదాబాద్: సైదాబాద్ డివిజన్ ఏసీపీగా వెంకన్న నాయక్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన సౌత్‌ఈస్ట్ జోన్ పరిధిలో సైదాబాద్ డివిజన్ నూతనంగా ఏర్పడింది. సైదాబాద్ డివిజన్‌కు మొదటి ఏసీపీగా వెంకన్న నాయక్ నియమితులయ్యారు. బుధవారం బాధ్యతలు చేపట్టిన ఆయనకు సైదాబాద్ ఎస్‌హెచ్‌ఓ ఏసీపీ సుబ్బిరామిరెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఏసీపీ వెంకన్న నాయక్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

ఆర్‌కేపురం పరిధిలో 500102 పిన్‌కోడ్ వాడాలి



దిల్‌సుఖ్‌నగర్: సరైన పిన్‌కోడ్ ఉపయోగిస్తే ఉత్తరాల జారీలో జాప్యం ఉండదని రామకృష్ణాపురం సబ్ పోస్ట్‌మాస్టర్ శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిన్‌కోడ్ ఆధారంగానే ఉత్తరాల పంపిణీ జరుగుతుందని, పిన్‌కోడ్‌ను సక్రమంగా రాయకపోవడం వల్ల ఉత్తరాల జారీలో జాప్యం ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ, గ్రీన్‌హిల్స్ కాలనీ, కృష్ణానగర్ కాలనీ, హరిపురికాలనీ, న్యూనాగోలు కాలనీ, స్నేహపురికాలనీ, రామకృష్ణాపురం కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ, అల్కాపురి, యూబీఐ కాలనీ ఉత్తరాలపై 500035 రాయడం వల్ల ఉత్తరాలు సరూర్‌నగర్ పోస్టాఫీస్‌కు వెళ్లి మరుసటి రోజు వస్తున్నాయన్నారు. పైన పేర్కొన్న కాలనీలు రామకృష్ణాపురం పోస్టాఫీస్ పరిధిలోకి వస్తాయని, అందువల్ల 500102 పిన్‌కోడ్ రాయాలని పేర్కొన్నారు. తద్వారా ఉత్తరాలు జారీలో జ్యాపం ఉండదన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో...) టమోటా 83, వంకాయ 28, బెండ 50, పచ్చిమిర్చి 75, కాకర 45, బీర 45, క్యాలీఫ్లవర్ 23, క్యాబేజీ 16, క్యారెట్ 45, దొండ 18, ఆలు 23, ఉల్లి 22, గోకర 28, దోస 21, సొర 17, పొట్ల 13, అరటి 10, చిక్కుడు 55, అర్వి 43, మునగ 45, చిలగడదుంప 28, బీట్‌రూట్ 23, కీర 15, ఫ్రెంచ్ బీన్స్ 75, కాప్సికమ్ 80. ఈ ధరలు బుధవారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

రోడ్లు అస్తవ్యస్తం.. రాకపోకలు ఆగమాగం

- వానలకు దెబ్బతిన్న రహదారులు
- వరద ఉధృతికి గుంతలుపడ్డ వైనం
- అదుపుతప్పి పడిపోతున్న ద్విచక్రవాహనదారులు



బండ్లగూడ చౌరస్తాలో గుంతలమయంగా మారిన రోడ్డు

నాగోలు: కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలను వరద ముంచెత్తుతోంది. వరద నీటి ఉధృతికి నీటి కొన్నిచోట్ల ప్రధాన రోడ్లపై తారు కొట్టుకుపోయింది. బస్తీలు, కాలనీల్లోని అంతర్గత దారులు బురుదమయంగా మారాయి. అస్తవ్యస్తంగా మారిన రోడ్లపై రాకపోకలు సాగించేందుకు జనం నానా అవస్థలు పడుతున్నారు.

- కొత్తపేట డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో వరద నీరు చేరి రోడ్లన్నీ గుంతలు పడ్డాయి.
- నాగోలు డివిజన్ బండ్లగూడ చౌరస్తాలో రోడ్డు పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- మోకాలు లోతు గుంతులు ఏర్పడటంతో వాహనదారులు గుంతల్లో ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో బండ్లగూడ చౌరస్తాలో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారు.
- ఆనంద్‌నగర్ చౌరస్తా నుంచి మన్సూరాబాద్ వరకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. నాగోలు భారత్ పెట్రోల్ బంక్ రద్ద రోడ్డు పూర్తి రాళ్లు తేలి బురదమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి వర్షాలకు పాడైపోయిన రోడ్లుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. బుధవారం కూడా వర్షం కురవడంతో రోడ్లు బురదమయంగా మారి స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



నాగోలు సమీపంలో ...



బండ్లగూడలో పరిస్థితి ఇదీ..

బీజేపీ పోరాటంతో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సర్వే ప్రారంభం

కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి



డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సర్వే కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పోరాటంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం దిగివచ్చి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల సర్వే మొదలుపెట్టిందని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఐఎస్‌సదన్ డివిజన్ చింతల్‌బస్తీలో సర్వే కేంద్రాన్ని ఏర్పాటు చేసిన జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులు డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుసుకున్న వారి నుంచి వివరాలు సేకరించారు. అధికారుల సర్వే గురించి తెలుసుకున్న పరిసర ప్రాంత లబ్ధిదారులు ఒక్కసారిగా అక్కడికి చేరుకున్నారు. సర్వే కేంద్రాన్ని కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అందరి వివరాలను అధికారులు తీసుకుంటారని, ఎవరూ ఆందోళన చెందవద్దని వారిని సముదాయించారు. డివిజన్ పరిధిలో పూర్తిస్థాయిలో లబ్ధిదారుల సర్వే చేయాలని అధికారులను కార్పొరేటర్ కోరారు. లబ్ధిదారులు అందరికీ ఇళ్లు మంజూరయ్యేందుకు బీజేపీ కృషి చేస్తుందని కార్పొరేటర్ అన్నారు.

సరూర్‌నగర్ చెరువు ఔట్‌లెట్‌కు జాలీ ఏర్పాటు చేయండి

- 'గ్రేటర్' కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే
- చెరువును పరిశీలించిన కమిషనర్, ఎమ్మెల్యే
- లోతట్టు కాలనీల్లో పర్యటన



సరూర్‌నగర్ చెరువు పరిసరాల్లో పర్యటిస్తున్న గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రాస్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం గడ్డిఅన్నారం డివిజన్‌లోని సరూర్‌నగర్ చెరువు, లోతట్టు కాలనీలైన వీవీ నగర్, లింగోజిగూడ డివిజన్‌లోని అల్తాఫ్‌నగర్‌లో పర్యటించారు. రెండు డివిజన్లలో జరుగుతున్న బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలించారు. 2016లో నిర్మించిన డ్రెయిన్లలో చెట్ల మొద్దులు, కొమ్మలు, పరుపులు వంటివి పేరుకుపోవడంతో వరదనీరు సాఫీగా ముందుకు వెళ్లడంలేదని, నీరు రోడ్లపైకి, ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్‌కు ఎమ్మెల్యే వివరించారు. సరూర్‌నగర్ చెరువు ఔట్‌లెట్ దగ్గర జాలీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే 80 శాతం బాక్స్ డ్రెయిన్ పనులు పూర్తయ్యాయని, మిగతావి పూర్తయితే వరద ముంపు సమస్య ఉండదన్నారు. సరూర్‌నగర్ చెరువు వద్ద మూడో గేట్ ఏర్పాటు చేయడం వల్ల కోదండరాంనగర్, వీవీనగర్ కాలనీలకు ముంపు సమస్య నుంచి విముక్తి లభించినట్టైందని చెప్పారు. అలాగే బైరామల్‌గూడ చెరువును రాబోయే రోజుల్లో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ, డిప్యూటీ కమిషనర్లు అరుణ, రవీందర్, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, ముద్రబోయిన శ్రీనివాస్, నాయకులు బిచినేపల్లి వెంకటేశ్వర రావు, శ్రీశైలం యాదవ్, వరప్రసాద్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

రోడ్ల తక్షణ మరమ్మతుకు చర్యలు



ఎన్‌జీఓస్ కాలనీలో గుంతలు పడ్డ రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: వర్షకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్‌జీఓస్ కాలనీ లేబర్ అడ్డా వద్ద రోడ్డుపై వర్షాలకు గుంతలు ఏర్పడ్డాయి. స్థానికులు ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టి తీసుకురావడంతో బుధవారం ఆయన వెళ్లి పరిశీలించారు. రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డీఈ దామోదర్‌రావు, ఏఈ రాకేష్‌లను కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శరత్‌కుమార్, న్యూట్రాన్, జైపాల్‌రెడ్డి, కామేష్, పవన్‌రెడ్డి పాల్గొన్నారు.

28న కాలేయ ఆరోగ్య ఉచిత పరీక్ష శిబిరం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న యాంకర్ శ్రీముఖి, డాక్టర్ గాయత్రి కామినేని

మన్సురాబాద్: ఎల్‌బీనగర్‌లోని కామినేని ఆసుపత్రిలో ఈనెల 28న ఉచిత లివర్ (కాలేయ) హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ప్రముఖ యాంకర్ శ్రీముఖి, ఆసుపత్రి సీఓఓ డాక్టర్ గాయత్రి కామినేనిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఓఓ డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ, ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చాలనే సంకల్పంలో భాగంగా హెపటైటీస్ డే రోజున ఉచిత ఆరోగ్య పరీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసుపత్రి వైద్య నిపుణులు ఉచితంగా కాలేయ పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారని తెలిపారు. 28న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కావ్య దెందుకూరి తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రవాహాన్ని పరిశీలించిన ట్రాఫిక్ డీసీపీ

చాదర్‌ఘాట్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మూసీ నది ప్రవాహ స్థాయిని సౌత్‌ఈస్ట్ జోన్ ట్రాఫిక్ డీసీపీ డి.శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. సౌత్‌ఈస్ట్ జోన్ ఏసీపీ కందుల సత్యనారాయణ, సిబ్బందితో కలిసి ఆయన మూసీ నదిని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వరదలు విపరీతంగా వస్తే తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. ట్రాఫిక్ మళ్లింపు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఇతర అనుసంధాన చర్యలు, మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద చేపట్టాల్సిన జాగ్రత్తల గురించి ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. భారీ వర్ష సూచనలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.



మూసీ ప్రవాహాన్ని పరిశీలించి వస్తున్న ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, ఏసీపీ సత్యనారాయణ

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- బడంగ్‌పేట మేయర్ పారిజాత



అధికారులతో మాట్లాడుతున్న మేయర్

బడంగ్‌పేట్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత అన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె చాంబర్‌లో అధికారులు, శానిటేషన్ వర్కర్లతో వేర్వేరుగా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల కాలనీల్లో, డివిజన్లలో ఎలాంటి విపత్తులు, సమస్యలు, ప్రమాదాలు జరుగకుండా అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర ఇబ్బంది కలిగిన వెంటనే వాటిని తీర్చేలా అధికారులు వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుమన్‌రావు, డీఈఈలు అశోక్‌రెడ్డి, జ్యోతి, మేనేజర్ నగేష్, ఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ వినీల్‌గౌడ్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ యాదగిరి, శానిటేషన్ సిబ్బంది తదితరులున్నారు.

ఘనంగా సాహూ మహరాజ్ జయంతి



కార్యక్రమంలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

మలక్‌పేట: ఛత్రపతి సాహూ మహరాజ్ జయంతిని బుధవారం బీఎస్పీ మలక్‌పేట నియోజకవర్గ అధ్యక్షుడు ఆడపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూసారంబాగ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీఎస్పీ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఆలగోల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాహూ మహరాజ్ పేదలకు విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాలలో రిజర్వేషన్ కల్పించి అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాట్ల చిరంజీవి, బీవీఎఫ్ కన్వీనర్ సుమన్, యాకుత్‌పురా నియోజకవర్గం అధ్యక్షుడు మాణిక్యం, డివిజన్ నాయకులు దశరథ్, శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల బదిలీ

ఎల్‌బీనగర్: జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ జోనల్‌లోని మూడు సర్కిళ్ల పరిధిలో బుధవారం పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులు బదిలీ అయ్యారు. హయత్‌నగర్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ ఏసీపీగా పనిచేస్తున్న సుష్మిత బదిలీపై కూకట్‌పల్లి వెళ్లగా, ఆమె స్థానంలో యూసఫ్‌గూడ సర్కిల్‌లో పని చేస్తున్న పావనిని నియమించారు. ఎల్‌బీనగర్ జోనల్‌లో పని చేస్తున్న ఏసీపీ రజితను సికింద్రాబాద్‌కు బదిలీ చేయగా, ఆమె స్థానంలో సరూర్‌నగర్ సర్కిల్ ఏసీపీ దేవేందర్, సికింద్రాబాద్ సర్కిల్‌లో పని చేస్తున్న బేగం ముంతాజ్‌లను నియమించారు. సరూర్‌నగర్ సర్కిల్ ఏసీపీగా ఫలక్‌నుమా సర్కిల్‌లో పని చేస్తున్న రాందాస్‌ను నియమించారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

- మీర్‌పేట మేయర్ దుర్గ

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని మీర్‌పేట మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ అన్నారు. బుధవారం 10, 11 డివిజన్ల పరిధిలోని ప్రశాంతి హిల్స్ రోడ్ నెం-6లో రూ.5లక్షల హెచ్‌ఎండబ్ల్యూఎస్ నిధులతో చేపట్టనున్న తాగునీటి పైప్‌లైన్ పనులను మేయర్, స్థానిక కార్పొరేటర్ దోమలపల్లి ధనలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మంత్రి సబితారెడ్డి సహకారంతో కార్పొరేషన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అనంతరం మిథులానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న నగరపాలక సంస్థ కార్యాలయ భవన నిర్మాణం పనులను అధికారులతో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎం.ఏ.రజాక్, పల్లె జంగయ్యగౌడ్, డీఈ గోపీనాథ్, బీఆర్‌ఎస్ నాయకులు దోమలపల్లి రాజ్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, జలమండలి ఏఈ వివేక్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ

హుడాకాంప్లెక్స్: ఈ నెల 29 నుంచి ఉచితంగా ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీ షిరిడీ సాయి అష్టాంగ యోగా గురూజీ ఇస్మాయిల్ తెలిపారు. బుధవారం హుడాకాంప్లెక్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ యోగా విద్యతో ప్రతీ ఒక్కరికి ఆరోగ్యాన్ని అందించాలనే ఆశయంతో ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెం 8121410911లో సంప్రదించాలన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

మహేశ్వరం: ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలు, కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్‌సీహెచ్. సవీంద్ర చౌహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం టీఎస్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు.

వరద నీటిలో సాగర్‌ఎన్‌క్లేవ్ కాలనీ



సాగర్‌ఎన్‌క్లేవ్ కాలనీలో రోడ్లపై పారుతున్న వరద

హస్తినాపురం: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లోని రోడ్లపై వరదనీరు చెరువులను తలపించేలా నిలిచిపోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షాలతో తాము ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనే నాధుడే కరువయ్యాడని డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, సాగర్ ఎన్‌క్లేవ్, ద్వారకాతిరుమల కాలనీ తదితర కాలనీల ప్రజలు వాపోతున్నారు. తమ కాలనీలను వరద నీటి సమస్య నుంచి కాపాడాలని ఆయా కాలనీవాసులు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. వర్షాలు కురిసినప్పుడల్లా తమ కాలనీలను వరద ముంచెత్తుతోందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు లభిస్తుందోనని ఎదురు చూస్తున్నామని వారు అంటున్నారు.

ఏరియా ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి కృషి



డీసీహెచ్‌ఎస్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజును సత్కరిస్తున్న ఆసుపత్రి సిబ్బంది

వనస్థలిపురం: వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా డీసీహెచ్‌ఎస్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ గజ్జి రాజు అన్నారు. సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన బుధవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి ఆసుపత్రిలోని సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ హెల్త్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకం బిక్షపతి, అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ శాంతికుమార్, వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీర్, డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జరీనా పరీన్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింగ్, రాజేష్, అనిల్‌గౌడ్, ఆగయ్య, రాజు పాల్గొన్నారు.

తప్పుడు అఫిడవిట్‌తో లీగల్ హెయిర్ సర్టిఫికెట్

మహిళపై కేసు నమోదు చేసిన బాలాపూర్ పోలీసులు

పహాడీషరీఫ్: భర్త అనారోగ్యానికి గురయ్యాడని వదిలేసి వెళ్లిన భార్య.. ఆయన మరణానంతరం తప్పుడు అఫిడవిట్‌తో లీగల్ హెయిర్ సర్టిఫికెట్ (చట్టపరమైన వారసత్వ ధ్రువీకరణ పత్రం) పొందిన సంఘటనపై బాలాపూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట త్రివేణినగర్‌కు చెందిన పాపిరెడ్డి, ఇంద్రల కుమారుడు బి.మురళీకృష్ణకు.. 2016 సెప్టెంబర్ 17న నాగోల్‌లోని ఆదర్శనగర్‌కు చెందిన అపర్ణతో వివాహం జరిగింది. డీఆర్‌డీఎల్‌లో సి– గ్రేడ్ టెక్నీషియన్‌గా పని చేసిన మురళీకృష్ణ దాంపత్య జీవితం రెండేళ్ల పాటు అన్యోన్యంగా సాగింది. 2018లో ప్రసవం కోసం పుట్టింటికి వెళ్లిన అపర్ణ.. ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత మెట్టింటికి రాలేదు. ఈ విషయంలో తీవ్రంగా కలత చెందిన మురళీకృష్ణ అనారోగ్యానికి గురయ్యాడు. మంచం పట్టిన ఆయనకు.. తల్లే సర్వస్వమై సపర్యలు చేసింది. ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో 2022 జూలై 10న మురళీకృష్ణ మృతి చెందాడు. భర్త అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుండగా కనీసం ఇటువైపు రాని అపర్ణ.. ఆయన మరణానంతరం ఆస్తులపై కన్నేసింది. తప్పుడు అఫిడవిట్లు సమర్పించి మురళీకృష్ణ ఉద్యోగం, ఆస్తులను కాజేసేందుకు కుట్ర చేసింది. ఈ క్రమంలో బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం నుంచి ఈ ఏడాది జనవరి 9న లీగల్ హెయిర్ సర్టిఫికెట్ సంపాదించింది. అపర్ణ తండ్రి హనుమంత్‌రావు, తల్లి రాజ్యలక్ష్మి, సోదరుడు అనిల్ కుమార్‌లు కుట్రపూరితంగా లీగల్ హెయిర్ సర్టిఫికెట్ పొందడంపై మురళీకృష్ణ తల్లి ఏప్రిల్ నెలలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పీఎస్‌లో కేసు నమోదైంది.



రోడ్డుపై జీహెచ్‌ఎంసీ చెత్త రిక్షాలో తీసుకువచ్చి వేసిన చెత్తకుప్ప




జీహెచ్‌ఎంసీ వాళ్లు తొలగించిన చెత్త

రోడ్లపై చెత్తకుప్పల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

హస్తినాపురం: వనస్థలిపురం డివిజన్‌లో సుష్మా వెళ్లే రోడ్డులో స్విమ్మింగ్‌పూల్ దగ్గర ప్లేగ్రౌండ్ ముందు చెత్తకుప్పలు వేస్తున్న విషయంపై 'ఇదేం చెత్తపని' అనే శీర్షికతో 'సాక్షి'లో మంగళవారం ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు స్పందించారు. అక్కడి నుంచి చెత్తకుప్పలను బుధవారం తొలగించారు. భవిష్యత్‌లో అంతర్గత రోడ్లుతో పాటు ప్రధాన రోడ్లపై చెత్తకుప్పలు వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని అధికారులు ఆయా కాలనీల ప్రజలకు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందు వల్ల చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందికి ఎల్‌బీనగర్ సర్కిల్ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.


BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి
జనంలో ఒకడిగా... జనహితమే లక్ష్యంగా...
ప్రజాసేవే పరమావధిగా... ప్రతి నిత్యం...
ప్రజల కోసం పరిశ్రమించే ...
ఎల్బీ నగర్ శాసనసభ్యులు
మన అన్న "సుధీరన్న" కు
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
బొక్క సుజిత్ రెడ్డి